

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



శనివారం, 08 మార్చి 2025

## జనసేనలో చేరిన పిఠాపురం వైసీపీ మాజీ ఎమ్మెల్యే  పెండెం దొరబాబు



* కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన అధ్యక్షులు పవన్ కళ్యాణ్
* జనసేనలో చేరిన జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్, మున్సిపల్ వైస్ చైర్మన్, వైసీపీ కౌన్సిలర్లు, సర్పంచులు, నాయకులు

శతఘ్ని న్యూస్: పిఠాపురం వైసీపీ మాజీ ఎమ్మెల్యే శ్రీ పెండెం దొరబాబు గారు జనసేన పార్టీలో చేరారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయంలో అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు... శ్రీ పెండెం దొరబాబు గారికి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఆయనతోపాటు పిఠాపురం నియోజక వర్గం వైసీపీ నేతలు పలువురు జనసేనలో చేరారు. జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ శ్రీ బుర్రా అనుబాబు, పిఠాపురం మున్సిపాలిటీ వైస్ ఛైర్మన్ శ్రీమతి కొత్తపల్లి పద్మ బుజ్జి, గొల్లప్రోలు మార్కెట్ కమిటీ ఛైర్మన్ శ్రీ మొగిలి వీర వెంకట సత్యనారాయణ, గొల్లప్రోలు రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ గొల్లపల్లి తిరుపతిరావు, ఎంపీపీ శ్రీ కన్నాబత్తుల కామేశ్వరరావు, కౌన్సిలర్లు శ్రీ కవడి పోసయ్య, శ్రీ బండి రవి, శ్రీమతి ఆర్. పావని, శ్రీ ఎం. లోవరాజు, పిఠాపురం నియోజకవర్గానికి చెందిన సర్పంచులు శ్రీ నడిగట్ల చింతలరావు, శ్రీ కొత్తపల్లి లక్ష్మీరమణ బాబ్జీ, శ్రీమతి నెప్పల వరలక్ష్మి, శ్రీమతి కొత్తలూరి సునీత, శ్రీమతి మాదేపల్లి పార్వతీ, శ్రీమతి బండి రాణి, శ్రీ ఉమ్మడి మేరీ జాన్, మాజీ డీసీ ఛైర్మన్ శ్రీ తుమ్మల బాబు, వైసీపీ జిల్లా డాక్టర్స్ సెల్ విభాగానికి చెందిన డాక్టర్ పి. రాజేష్, వైసీపీ పిఠాపురం టౌన్ ప్రెసిడెంట్ శ్రీ బొజ్జ దొరబాబులకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించగా, కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పిఠాపురం నియోజకవర్గానికి చెందిన మరికొందరు వైసీపీ సర్పంచులు, నాయకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు, కాకినాడ పార్లమెంట్ సభ్యులు శ్రీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.








SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 08 మార్చి 2025









## జనసేన ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు నామినేషన్ దాఖలు

శతఘ్ని న్యూస్: ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఎన్నికకు కూటమి తరపున జనసేన అభ్యర్థిగా శ్రీ నాగబాబు గారు శుక్రవారం మధ్యాహ్నం నామినేషన్ దాఖలు చేశారు. రాష్ట్ర మంత్రులు శ్రీ నాదెండ్ల మనోహర్ గారు, శ్రీ నారా లోకేష్ గారు, బీజేపీ శాసనపక్ష నేత శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు, ఎమ్మెల్యే శ్రీ కొణతాల రామకృష్ణ గార్లతో కలిసి రిటర్నింగ్ అధికారి శ్రీమతి వనితా రాణి గారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. నామినేషన్ దాఖలు సందర్భంగా కూటమి ఎమ్మెల్యేలు శ్రీ నాగబాబు గారిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## నా సేన కోసం నావంతుకు యూకే జనసేన 5.5 లక్షల విరాళం..!

శతఘ్ని న్యూస్: నా సేన కోసం – నా వంతు కార్యక్రమంలో భాగంగా, యూకె జనసేన సావే టీమ్ గత 5 నెలల్లో ₹5,50,000/- నిధులు సమీకరించి, జనసేన పార్టీ జనరల్ సెక్రటరీ కొణిదెల నాగబాబుకి మార్చ్ 6వ తేదీన అధికారికంగా అందజేశారు. అనంతరం నాగబాబు చేతుల మీదుగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని లండన్ హౌన్స్లో, బర్మింగ్‌హాం మరియు మాంచెస్టర్ లలో జరుగనున్న కార్యక్రమానికి సంబందించిన ఈవెంట్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.



## ఇంటింటికి ప్రచారం..!

శతఘ్ని న్యూస్: పిఠాపురం, మార్చి 14వ తేదీన 12వ ఆవిర్భావ సభను విజయవంతం చేయండి అని జనసేన పార్టీ ఇంచార్జ్ మర్రెడ్డి శ్రీనివాసరావు ఇచ్చిన పిలుపుమేరకు శుక్రవారం కుమారపురం, కందరాడ ఎఫ్.కె పాలెం, జల్లూరు, మల్లం, విరవ, మంగితుర్తి, కోలంక గ్రామాల్లో ఆవిర్భావ సభకి పిఠాపురం పరిశీలికులుగా వచ్చిన చోడవరం ఇంచార్జ్ పి.వీ.ఎస్.ఎన్ రాజు ఇంటింటికి తిరిగి పాంప్లెట్ ఇచ్చి ప్రచారం మొదలు పెట్టారు. ఈ కార్యక్రమంలో గోదావరి డెల్టా చైర్మన్ మురాలశెట్టి సునీల్ కుమార్, ఏలేరు ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ వూట నానిబాబు, ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధికార ప్రతినిధి తోలేటి శిరీష, వెన్నపు చక్రధర్ రావు, వెన్న జగదీష్, పిల్లా శివశంకర్, పిల్లా దినేష్, కురమళ్ళ రాంబాబు, వాకపల్లి సూర్య ప్రకాష్, గంజి గోవిందరాజు అడప శివరామకృష్ణ, రామిశెట్టి సూరిబాబు, మాదేపల్లి పద్మరాజు, రసంశెట్టి కన్యాకర్ రావు, కేతినిడి గౌరీ నాగలక్ష్మి, మిరియాల చిట్టి, కొండపల్లి శివ, పులప రాజేష్, ఊట నాని, నంద్యాల జాను, బావిశెట్టి నంది, యాగ సతీష్, దేశిరెడ్డి సతీష్, దీపు, కూరాకుల వీరబాబు, కంద సోమరాజు, పెదిరెడ్ల చిట్టి, బాలేపల్లి అనిల్, గోపు సురేష్, యండ్రపు శ్రీనివాస్, మేడిశెట్టి నాగమణి, పిల్లా రమ్యజ్యోతి, పట్టాభి, చిన్న, బొజ్జ శ్రీను, సుదర్శన్, జనసేన నాయకులు జన సైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దశరధాచారిని పరామర్శించిన వినుత కోటా



శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, వైరల్ జ్వరం కారణంగా తిరుపతి రష్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న టీడీపీ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాళహస్తి కి చెందిన దశరధాచారిని శుక్రవారం తిరుపతి రష్ హాస్పిటల్ లో శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా కలిసి పరామర్శించడం జరిగింది.




## ఘనంగా ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సభ



శతఘ్ని న్యూస్: గురజాల నియోజకవర్గ జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం మరియు ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం గురజాల నియోజకవర్గ సమన్వయకర్త కటకం అంకారావు సూచన మేరకు పిడుగురాళ్ల మండల అధ్యక్షుడు కామిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో పిడుగురాళ్ల పట్టణంలోని కేవిం కన్వెన్షన్ హాల్ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు,మరియు ఆవిర్భావ సభ నరసరావుపేట పార్లమెంటరీ సమన్వయకర్త కిలారు రోశయ్య పాల్గొన్నారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించారు. అనంతరం మీడియా సమావేశంలో అసాపేట పార్లమెంటు సమన్వయకర్త కిలారు రోశయ్య మాట్లాడుతూ మార్చి 14 పిఠాపురంలో జరిగే సభ ఒక చరిత్ర సృష్టించబోతుందని, ఉపముఖ్యమంత్రి అయిన తర్వాత జనసైనికులు చేసుకునేటువంటి గొప్ప పండుగని ఈ సభ ద్వారా రాష్ట్ర ప్రజలకు జనసేన నాయకులకు, కార్యకర్తలకు, వీర మహిళలకు, పవన్ కళ్యాణ్ దిశా నిర్దేశం చేయనున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గురజాల నియోజవర్గ సమన్వయకర్త కటకం అంకారావు మాట్లాడుతూ.. మార్చి 14 జరిగే ఆవిర్భావ దినోత్సవానికి గురజాల నియోజవర్గం నుంచి భారీగా జనసైనికులు పాల్గొనబోతున్నారని, జనసైనికుల 10 సంవత్సరాల కల నెరవేరిన తరువాత మొదటి ఆవిర్భావ సభ సభని పండగలా చేసుకోబోతున్నారని అన్నారు, గురజాల నియోజవర్గంలో నాయకులు అందరం కలిసి ఆవిర్భావ సభను విజయవంతం చేస్తామని అన్నారు,

ఈ సందర్భంగా పిడుగురాళ్ల మండల అధ్యక్షులు కామిశెట్టి రమేష్ మాట్లాడుతూ... పది సంవత్సరాలుగా జనసేన పార్టీ కోసం కార్యకర్తలు అహర్నిశలు కృషి చేశారని, దాని ఫలితమే వందకు వంద స్ట్రైక్ రేట్ తో అధికారంలోకి వచ్చిన దేశంలోనే మొట్టమొదటి పార్టీ జనసేన పార్టీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బడిదల శ్రీనివాసరావు, అంబటి మల్లి, నియోజవర్గ ఐటీ కోఆర్డినేటర్ మునగా వెంకట్, నియోజవర్గ అధికార ప్రతినిధి అడపా వెంకట్, జిల్లా సంయుక్త కార్యదర్శి దూదేకుల కాసిం సైదా, మాచవరం మండల అధ్యక్షుడు బొమ్మిశెట్టి శ్రీనివాసరావు, దాచేపల్లి మండల అధ్యక్షుడు పాముల కిషోర్, గురజాల మండల అధ్యక్షులు ఉప్పిడి నరసింహారావు, గురజాల కౌన్సిలర్ చింతకాయల కళ్యాణ్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు పసుమర్తి మనీ, సలీం, వీర మహిళలు రమణ, మల్లేశ్వరి, శ్రీలత, జనసేన పార్టీ నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు వీర మహిళలు గ్రామ పార్టీ అధ్యక్షులు మొదలగు వారు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

SRI TV

జనగళమే మా గళం

శనివారం, 08 మార్చి 2025










## హలో మంగళగిరి...
## ఛలో పిఠాపురంకు పిలుపు

**జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం" కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్ ను ఆవిష్కరించిన జనసేన నాయకులు**

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళగిరి నియోజకవర్గ కార్యాలయంలో పిఠాపురంలో ఈ నెల 14వ తేదీన జరుగబోయే "జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం" కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్ ను జనసేన పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ... దశాబ్ద కాలంలో ఎన్నో పోరాటాలు ఒడిదుడుకుల తర్వాత అధికార భాగస్వామ్యంతో పండగ వాతావరణంలో జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు తెలిపారు. పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ గ్రామంలో జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ సభకు మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, వీర మహిళలు తరలిరావాలని పిలుపునిచ్చారు. దశాబ్ద కాలంలో పేదల, రైతుల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన పార్టీ జనసేన పార్టీ. పవన్ కళ్యాణ్ ని రాబోయే రోజుల్లో రాష్ట్ర స్థాయి లో కాదు కేంద్ర స్థాయిలో చూడాలని మా ఆకాంక్ష. పవన్ కళ్యాణ్ పేరు స్మరించడానికి కూడా జగన్ మోహన్ రెడ్డి కి అర్హత లేదన్నారు. నీలాగా తండ్రి చనిపోతే పదవి కోసం పరుగులెత్తిన వైనం కాదని అని జగన్ ని దుయ్యబట్టారు. పవన్ కళ్యాణ్ ఏనాడు పదవుల కోసం ఆశపడిన వ్యక్తి కాదు.. కేవలం ప్రజా శ్రేయస్సు కోసం పాటుబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్. దాదాపుగా 1500 మంది రైతుల కుటుంబాలకు అండగా నిలబడిన వ్యక్తి పవన్ కళ్యాణ్. జనసేన పార్టీ కార్యకర్తలకు ప్రమాదంలో మరణిస్తే సొంత నిధులతో ఐదు లక్షల రూపాయలను కార్యకర్తల కుటుంబాలకు సహాయం చేయడం జరిగింది. రాష్ట్రంలోని పేద ప్రజల సంక్షేమం రైతుల భవిష్యత్తు కోసం క్షేత్రస్థాయిలో పోరాటాలు చేసి దశాబ్ద కాలం తర్వాత జనసేన పార్టీ అధికారం చేపట్టిందన్నారు. అధికార పీఠం అధికార భాగస్వామ్యంతో జనసేన పార్టీ ఈనెల మార్చి 14న పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడా గ్రామంలో జరుగు ఆవిర్భావ దినోత్సవ సభకు మంగళగిరి నియోజకవర్గం నుంచి వెల్లదలుచుకునే కార్యకర్తలకు, అభిమానులకు బస్సు సౌకర్యాలను కల్పిస్తున్నామని చెప్పారు. పండుగ వాతావరణం లో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, వీర మహిళలు భారీగా తరలి రావాలని ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ రాష్ట్ర ఐటీ విభాగం కోఆర్డినేటర్ చవ్వాకుల కోటేష్ బాబు, గుంటూరు జిల్లా సంయుక్త కార్యదర్శి బడే కోమలి, ఎం.టి.ఎం.సి అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతిరావు, ఎం.టి.ఎం.సి ఉపాధ్యక్షులు సాధు చంద్రశేఖర్, మంగళగిరి మండల అధ్యక్షులు వాసా శ్రీనివాసరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరావు, దుగ్గిరాల మండల అధ్యక్షులు పసుపులేటి శ్రీనివాసరావు, మంగళగిరి యువజన నాయకులు చిట్టెం అవినాష్, జనసేన నాయకులు కంకణాల శంకర్, తిరుమలశెట్టి కొండలరావు, జొన్న రాజేష్, బాల సౌరి, తిరుమలశెట్టి గోపీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## ఛలో పిఠాపురం.. జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం: చందక అనీల్

**12వ వార్డ్ మహిళలతో ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ చేసిన జనసేనపార్టీ నాయకులు రెడ్డి నాగరాజు**

**నిత్యం ప్రజలతో ఉన్న కష్టజీవులు, క్రియాశీలక సభ్యులతో ఛలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరణ**

శతఘ్ని న్యూస్: పార్వతీపురం నియోజకవర్గం, మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుంది. కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న మీరందరూ పిఠాపురం ఆవిర్భావ సభ పండగలో పాలుపంచుకోండి అని జనసేనపార్టీ నాయకులు చందక అనీల్ ఆహ్వానం పలికారు. అలాగే 12వ వార్డ్ మహిళలతో ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ చేయించిన జనసేనపార్టీ నాయకులు రెడ్డి నాగరాజు. అనంతరం నిత్యం ప్రజలతో ఉన్న కష్టజీవులు, క్రియాశీలక సభ్యులతో ఛలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరణ చేయించిన జనసేన నాయకులు నెయ్యిగాపుల సురేష్, సిరిపురపు గౌరీ, భమిడిపాటి చైతన్య, బార్నాల పవన్, సంబనా రమేష్, నగేష్ తదితరులు. అలాగే ఛలో పిఠాపురం.. జనసేన ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేద్దాం అని నినాదాలతో అందరిలో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డ్ మహిళలు, పెద్దలు, యువత మార్కెట్ యార్డు కలాసిలు మరియు వంట గ్యాస్ ఇంటింటికీ అందించే సోదరులు పాల్గొన్నారు.



## బండ్రెడ్డి రామ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన కైకలూరు జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కృష్ణాజిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామ్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం మచిలీపట్నంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మార్చి 14 జనసేన ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బండ్రెడ్డి రామ్ మాట్లాడుతూ 14 న జరిగే ఆవిర్భావ దినోత్సవ ఏర్పాట్ల, జనసమీకరణ గురించి కైకలూరు నియోజకవర్గం నుంచి భారీగా తరలిరవాలని బెల్లంకొండ వెంకన్న బాబు, అబ్బిశెట్టి నాగబాబుకు దిశా నిర్దేశం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు విరంకి వెంకటేశ్వరరావు, వేల్పూరి నానాజీ, సిరిపురపు రాజిబాబు, ముమ్మరెడ్డి నాగమల్లేశ్వరరావు, మైగాపుల రామాంజనేయులు, చెన్నంశెట్టి నందకిషోర్, లీగల్ ప్రతినిధి తణుకుల రవితేజ, భావిశెట్టి మణికంఠ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ లాంచ్ చేసిన కొరికాన రవి కుమార్



శతఘ్ని న్యూస్: నరసన్నపేట, ఈనెల 14న పిఠాపురంలో ఘనంగా జరగనున్న 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన పోస్టర్ ని శుక్రవారం నాడు నరసన్నపేట నియోజకవర్గంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో శ్రీకాకుళం జిల్లా పార్లమెంట్ సమన్వయకర్త కొరికాన రవి కుమార్ మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవానికి భారీ సంఖ్యలో కార్యకర్తలు వీర మహిళలు, జనసైనికులు తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట పిఏసి బలగ ప్రవీణ్, వీరమహిళలు లావేటి బుజ్జమ్మ, రావనమ్మ, యాబాజీ కుర్మరావు, వెను నాయుడు, శ్రీధర్, ముద్దాడ సింహాచలం, చలపతి, అసిరి నాయుడు తదితర నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 08 మార్చి 2025




# నాటి ద్రోహానికి నేడు కర్మ అనుభవిస్తున్నారు



* ప్రజా తీర్పుని గౌరవించకుండా మతిభ్రమించి వ్యవహరిస్తున్నారు
* దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి
* జగన్ అండ్ కో కు జనసేన ఎమ్మెల్యేల సవాల్

శతఘ్ని న్యూస్: అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ప్రభుత్వ విప్ లు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్, శ్రీ బొమ్మిడి నాయకర్, ఉంగుటూరు శాసన సభ్యులు శ్రీ పత్సమట్ల ధర్మరాజు మీడియా సమావేశంలో మాట్లాడిన వివరాలు...

* కూటమి ప్రభుత్వం ప్రతి నిమిషం ప్రజల కోసం పని చేస్తుంటే.. ప్రభుత్వానికి, శ్రీ చంద్రబాబు నాయుడు గారికి, శ్రీ పవన్ కళ్యాణ్ గారికి ప్రజల్లో వస్తున్న మద్దతు తట్టుకోలేక వైసీపీ నాయకులు ప్రెస్ మీట్లు పెట్టి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. ప్రజలు 151 సీట్లు ఇస్తే పాలన చేతకాక ఓట్లేసిన ప్రజలకు ద్రోహం చేసిన జగన్ అండ్ కో నాడు చేసిన తప్పులకు నేడు కర్మ అనుభవిస్తున్నారు. ప్రజల తీర్పుని గౌరవించకుండా మతిభ్రమించి ఇష్టారీతిన మాట్లాడుతున్నారు.
* వైసీపీ నాయకులు కూటమి ప్రభుత్వం గురించి నోటికి ఏది వస్తే అది మాట్లాడుతున్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం కోసం ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు, ఉపముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు నిరంతరాయంగా పని చేస్తున్నారు. వైసీపీ నాయకులకు దమ్ముంటే మీరు చేయాల్సింది వర్క్ ఫ్రం బెంగళూరు కాదు.. మిమ్మల్ని గెలిపించిన మీ నియోజకవర్గ ప్రజల కోసం అసెంబ్లీకి వచ్చి మాట్లాడండి. అసెంబ్లీలో మీరెంతో మేమూ అంతే.
* ముఖ్యమంత్రి అవ్వాలి అంటే మెజారిటీ ఎలా కావాలో.. ప్రతిపక్ష నేత అవ్వాలి అంటే రాజ్యాంగం ప్రకారం ఫాలో అవ్వాల్సి ఉంటుంది.
★ వైసీపీ పాకిస్థాన్ క్రికెట్ టీమ్ లాంటిది. కూటమి ప్రభుత్వం టీమిండియా లాంటిది. వైసీపీ సభ్యులు అసెంబ్లీకి వస్తే దుబాయ్ లో ఇండియా టీమ్ పాకిస్థాన్ కి చేసిన సినిమానే చేసి చూపుతాం.
* వైసీపీ చేతకాని పాలన వల్ల రాష్ట్రం పదేళ్లు వెనక్కి పోయింది. మిమ్మల్ని గెలిపించిన ఎస్సీ, ఎస్టీల సబ్ ప్లాన్ నిధులు కొట్టేసి వారికి మొండి చెయ్యి చూపిన చేతకాని మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి..
* జగన్ రెడ్డి అవినీతికి అంతమే లేదు. 2004లో నీ ఆస్తి ఎంత.. 2019 తర్వాత నీ ఆస్తి ఎంత. నీ ప్రభుత్వంలో సలహాదారుల పేరిట రూ. 680 కోట్ల దుర్వినియోగం నిజం కాదా? నీ కుటుంబ విలాసాల కోసం రూ. 550 కోట్లతో ప్యాలెస్ కట్టించిన మాట వాస్తవం కాదా? అని మాజీ ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నా.
* తమ అధినేత పుట్టుకతోనే ఎంపీ అని అంబటి రాంబాబు చెబుతున్నాడు. జగన్ తండ్రి ముఖ్యమంత్రి కాకుంటే ఎంపీ కాదు కదా కౌన్సిలర్ కూడా అయ్యేవాడు కాదు. మా నాన్న గారు సీఎం అయ్యి ఉంటే నేను సీఎం అయ్యే వాడిని. అక్రమార్జనతో పేద ప్రజలకు ఎరవేసి.. సంక్షేమం ముసుగులో రాష్ట్రాన్ని దోచుకున్న వ్యక్తి జగన్మోహన్ రెడ్డి.
* అంబటి రాంబాబు అనే ఎరను పెట్టి ఏదో ఒకటి మాట్లాడించి దుష్ప్రచారం చేస్తున్నాడు. గట్టిగా మాట్లాడితే అబద్ధం నిజం అయిపోతుందా? పవన్ కళ్యాణ్ గారు ఓడినా గత పదేళ్లుగా ప్రజల్లోనే ఉండి సమస్యల మీద పోరాటం చేశారు. సోషల్ మీడియా అరెస్టులు, జైలు సంస్కృతిలు ఎక్కడి నుంచి వచ్చాయి. ఒక మాజీ ముఖ్యమంత్రిని అన్యాయంగా అరెస్టు చేసి 51 రోజులు జైల్లో ఉంచితే ఇప్పటికీ ఆ కేసు రుజువు కాలేదు.
* శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మా పార్టీ పీఏసీ ఛైర్మన్. ఆయనకు మేమంతా గౌరవం ఇస్తాం. ఆయన గురించి అసత్య ప్రచారాలు చేస్తే చూస్తూ ఊకోం. అసలు బియ్యం దొంగలంతా మీ పార్టీలోనే ఉన్నారు. ఒక ద్వారంపూడి, ఒక రంగనాథరాజు, ఒక పేర్ని నాని అంతా అధికారాన్ని అడ్డుపెట్టుకుని రేషన్ మాఫియాగా తయారయ్యారు.
* శ్రీ మనోహర్ గారు పౌరసరఫరాల శాఖకే వన్నె తెచ్చిన వ్యక్తి. కాకినాడలో అక్రమ రవాణాని ఆపడం గాని, మీ గోడౌన్లలో జరిగిన దొంగతనాలు గాని బయటపెట్టిన వ్యక్తి ఆయన. ఆ అక్కసుతోనే శ్రీ మనోహర్ గారిపై నిందలు వేస్తున్నారు.
* నీటి పారుదల మంత్రిగా చేసిన రాంబాబుకి క్యూసెక్కులకు అర్థం తెలియదు. డయాఫ్రం వాల్ అంటే తెలియదు. కనీసం గుంటూరు జిల్లాలో పంట కాలవల్లో పూడికలు తీయించావా? నువ్వు మాట్లాడుతున్నావు. మంత్రి పదవి, ఎమ్మెల్యే పదవి పోయాక.. మీ పార్టీ ఇంఛార్జ్ పదవి కూడా పీకేశాక అంబటి రాంబాబు ఇంకా ఏ ముఖం పెట్టుకుని మాట్లాడుతావు.
* దమ్ముంటే మీ పార్టీ ప్రజాప్రతినిధులు అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై మాట్లాడాలి. అసెంబ్లీలో ఎవరు మాట్లాడినా మీ పార్టీ అవినీతి, అక్రమాలే బయటకు వస్తున్నాయి. స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశావు. పల్లెటూళ్లలో కనీస సౌకర్యాలు కల్పించని దుర్మార్గ ప్రభుత్వం అలాంటి పల్లెటూళ్లను బాగు చేస్తున్న నాయకుడు శ్రీ పవన్ కళ్యాణ్ గారు. పార్టీలకతీతంగా గ్రామాల్లో 3 వేల కిలోమీటర్ల రోడ్లు నిర్మాణం పూర్తి చేసిన ఘనత జనసేన పార్టీకి, శ్రీ పవన్ కళ్యాణ్ గారికి దక్కుతుంది.
* ఓటమి అక్కసుతో నోటికి వచ్చింది మాట్లాడడం కరెక్టు కాదు. ముఖ్యమంత్రి పదవి ఊడి ఎమ్మెల్యేగా మిగిలిపోయిన నువ్వు .. నిన్ను గెలిపించిన పులివెందుల ప్రజల రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నీకుంది. ఇన్నాళ్లు మీ కుటుంబాన్ని గెలిపించిన పులివెందులకు మీరు ఏం చేశారు. మీ సొంత బాబాయ్ హత్యకు గురైతే ఆ కేసు ఇప్పటికీ తేలని పరిస్థితి. వివేకానందరెడ్డి గారి చావునీ, కోడి కత్తి డ్రామాలు ఆడి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. మొన్న గులకరాయి డ్రామా ఆడితే అది కాస్తా మిస్ ఫైర్ అయ్యింది. ప్రజలకు మీ డ్రామాలు తెలిసి ఓడించారు.
* సొంత చెల్లి మీదే పోస్టులు పెట్టిస్తావు.. నీకు శ్రీ పవన్ కళ్యాణ్ గారు, శ్రీ మనోహర్ గారు ఒక లెక్కా. మాజీ స్పీకర్ కోడెలను వేధించి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తెచ్చారు. రుషికొండలో రూ. 550 కోట్లతో ప్యాలెస్ ఎందుకు కట్టారో జగన్మోహన్ రెడ్డి చెప్పాలి.
* మీ కుటుంబానికి అత్యంత సన్నిహితులుగా ఉన్న విజయసాయిరెడ్డి, మోపిదేవి వెంకటరమణ పార్టీని వీడారు. ఎమ్మెల్సీలు పార్టీని వీడుతున్నారు. కార్పోరేటర్లు, మేయర్లు వైసీపీని వీడిపోతున్నారు. మీ పార్టీలో ఉంటే ఈడీ కేసుల్లో ఇరికిస్తారేమోనని భయపడి అంతా పారిపోతున్నారు.
* రాష్ట్ర ప్రజలు ఇచ్చిన తీర్పుని మీ స్వార్థం కోసం వాడుకున్నారు. కేంద్రం నుంచి ఇది తెచ్చుకున్నాం అని ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి చెప్పలేని దద్దమ్మ మాజీ ముఖ్యమంత్రి. ఇచ్చిన ఏ హామీ నిలబెట్టుకున్నారు. పూర్తి మద్యపాన నిషేధం అన్నారు. వెయ్యి రూపాయిలు పెంచేందుకు ఐదేళ్లు సమయం తీసుకున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే పింఛన్ పెంచి ఇచ్చింది. ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు చేస్తోంది.
* అంబటి రాంబాబు మా గురించి జాలి పడనవసరం లేదు. సత్తెనపల్లిలో మీ స్నేహితురాలి తో పెట్టించిన వృందా డిగ్రీ కళాశాలలో మాస్ కాపియింగ్ చేయించిన మాట వాస్తవం కాదా? విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేసిన మాట వాస్తవం కాదా? ఇప్పుడు అధికారం పోయాక కాలేజీ మూసేసి, తల్లిదండ్రులకు డబ్బులు తిరిగి కట్టని మాట వాస్తవం కాదా? ఇంతకీ ఆ కాలేజీ ఎవ్వరిదో చెప్పగలవా అని అంబటి రాంబాబుని ప్రశ్నిస్తున్నాం.
* ఓటమిలోనూ ప్రజల మధ్యన ఉండి ప్రజల కష్టాలు తీర్చిన వ్యక్తి శ్రీ పవన్ కళ్యాణ్ గారు. నీ సొంత నియోజకవర్గంలో కౌలు రైతు కుటుంబాలకు ఆయన రూ. 24 లక్షలు ఇస్తే ముఖ్యమంత్రిగా ఉండి నువ్వేమి చేశావో చెప్పాలి.

# కమలాపురంలో ఆవిర్భావ సభ సన్నాహక ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: కమలాపురం, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా, మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న "ఛలో పిఠాపురం" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, కడప జిల్లా కమలాపురం నియోజకవర్గ పిఓసి వేణు గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ హాజరై, "ఛలో పిఠాపురం" పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ, "పిఠాపురం సభ జనసేన పార్టీ రాజకీయ ప్రస్థానంలో ఒక కీలక ఘట్టమని, కడప జిల్లాలోని ప్రతి జనసైనికుడు, కార్యకర్త, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని" సమావేశం ద్వారా, పార్టీ కార్యకర్తలకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించి, "ఛలో పిఠాపురం" అనే నినాదంతో కమలాపురం నియోజకవర్గ నుంచి ఆవిర్భావ సభకు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సభ అతిథిగా రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి ప్రచార కమిటీ కో-ఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, కడప నగర అధ్యక్షులు బోరెడ్డి నాగేంద్ర, మైదుకూరు నియోజకవర్గ ఇంచార్జ్ పందిటి మల్హోత్రా, పండ్రా రంజిత్, రామ్ సిద్దు, అజయ్ వర్మ, ఆలీ మరియు కమలాపురం నియోజకవర్గ జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 08 మార్చి 2025



## ఎమ్మెల్యేగా కూడా జగన్ ఫెయిల్!

శతఘ్ని న్యూస్: అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద యలమంచిలి శాసన సభ్యులు శ్రీ సుందరపు విజయ్ కుమార్ కామెంట్స్...

★ వైసీపీ ఐదేళ్ల పాలనలో 2019-2024 మధ్య ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్ ఏమైందో ప్రజలంతా చూశారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ప్రజలంతా 2024లో కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారు.

* జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీలు కలసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తుంటే జగన్మోహన్ రెడ్డి స్వప్రయోజల కోసం, ప్రతిపక్ష హోదా కోసం ప్రవర్తిస్తున్న తీరు అసహ్యంగా ఉంది. ఒక రాజకీయ పార్టీకి ఉండాల్సిన లక్షణాలు వైసీపీకి లేవు.. రాజకీయ నాయకుడికి ఉండవలసిన గుణాలు జగన్ కి లేవు.

* సామాన్యుడు సైతం తన సంపాదనతో తన కుటుంబానికి భరోసా ఇవ్వాలని ఆలోచిస్తాడు. తల్లికి, చెల్లికీ సరస్వతి పవర్ కంపెనీలో ఇచ్చిన షేర్లు వెనక్కి తీసుకునేందుకు కోర్టుకి వెళ్లిన వ్యక్తిత్వం జగన్ ది. ఒకప్పుడు బీహార్ రాజకీయాల గురించి కథల కథలుగా చెప్పుకొనేవాళ్లం. అలాంటి బీహార్ రాజకీయాల్లో కూడా మార్పు వచ్చింది. లాలూ ప్రసాద్ యాదవ్ గారికి కిడ్నీ అవసరం అయితే ఆయన కుమార్తె స్వయంగా కిడ్నీ ఇచ్చి కాపాడుకున్నారు. ఇక్కడ జగన్ ఆస్తులు లాక్కుని చెల్లిని బయటకు తోసేశాడు. తల్లికి ఇచ్చిన షేర్ల కోసం కోర్టుకు ఎక్కాడు. ఇలాంటి వ్యక్తి సీఎం గారి గురించీ, డిప్యూటీ సీఎం గారి గురించీ మాట్లాడడం హాస్యాస్పదం.

* మొన్నటి వరకు సార్వత్రిక ఎన్నికల్లో ఈవీఎంల వల్లే ఓడిపోయాం అన్నారు. బ్యాలెట్ తో జరిగిన శాసన మండలి ఎన్నికల్లో సైతం పట్టభద్రులు, మేధావులు కూటమికి అద్భుత విజయం కట్టబెట్టారు. రాష్ట్ర ప్రజలు జగన్ ని పూర్తిగా తిరస్కరించారు. మేధావులు, పట్టభద్రులు నీ ఐదేళ్ల పాలనలో పడిన కష్టాల నుంచి పూర్తిగా విముక్తి కోరుకున్నారు.

* పులివెందుల ప్రజలు నిన్ను ఎన్నుకున్నారు. నిన్ను ఎన్నుకున్న ప్రజల సమస్యలపై శాసన సభలో మాట్లాడకుండా ప్రతిపక్ష హోదా కావాలని అడుగుతున్నావు. ఇంట్లో కూర్చుని ప్రెస్ మీట్లకే పరిమితం అవుతున్నావు. ఒక శాసన సభ్యుడిగా కూడా నువ్వు ఫెయిల్ అయ్యావు.

* సొంత చెల్లి, ఒక హీరో పేరుతో కలిపి నీ సొంత సోషల్ మీడియాని ఉపయోగించుకుని తిట్టించావు, బాబాయ్ హత్య కేసుని నీరుగార్చావు.

★ నువ్వు ఒక మాట మాట్లాడితే మేము వంద మాట్లాడగలం. మా నాయకుడు మాకు నేర్పిన సంస్కారంతో మేము రాజకీయాలు చేస్తున్నాం. జగన్ కి విలువులతో కూడిన రాజకీయ నాయకుడి లక్షణాలు లేవు.

* శాసన సభ్యుడిగా పులివెందుల ప్రజల కష్టాలు తీర్చాలి. బెంగళూరు ప్యాలెస్ లో కూర్చుని కబుర్లు చెప్పమనలేదు. ఈసారి పులివెందుల ప్రజలు కూడా జగన్ ని తిరస్కరిస్తారు. మేము ఒకటి నుంచి 21కి ఎదిగాం. వంద శాతం స్ట్రయిక్ రేట్ తో గెలిచాం. నువ్వు 151 నుంచి 11కి దిగజారావు. భవిష్యత్తులో అవి కూడా పోతే పులివెందుల వదిలి కర్ణాటక నుంచి జగన్ పోటీ చేస్తాడేమో?

## జనసేన పార్టీ ఆవిర్భావ సభపైనే యావత్ దేశం చూపు: వాసగిరి మణికంఠ



శతఘ్ని న్యూస్: గుంతకల్ నియోజకవర్గం, గుత్తి పట్టణం నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మార్చ్ 14న జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను గుంతకల్ నియోజకవర్గ జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ వాసగిరి మణికంఠ జనసేన నాయకులతో కలిసి ఆవిష్కరించడం జర్గింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్ నియోజకవర్గంలోని మూడు మండలాలు (పామిడి, గుత్తి, గుంతకల్) నుండి జనసేన శ్రేణులు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. జనసేన పార్టీ పిఠాపురం ఆవిర్భావ సభ పైనే యావత్ దేశం చూపు ఉందని, నూతనోత్సాహంతో ఆవిర్భావ దినోత్సవానికి తరలి వెళ్లేందుకు వీర మహిళలు, జనసేన నేతలు, జనసైనికులు సన్నద్ధమవుతున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గుత్తి మండల, పట్టణ అధ్యక్షులు పోతురాజుల చిన్న వెంకటేశులు, పాటిల్ సురేష్ జనసేన సీనియర్ నాయకులు బోయగడ్డ బ్రహ్మయ్య, గోరంట్ల నాగయ్య రాయల్, వెంకటపతి నాయుడు, మిద్దె ఓబులేసు, హసన్, రామంజి, గుజిరి రామంజి, అమర్, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## జనవాణిలో చిల్లపల్లిని కలిసిన తాడేపల్లి క్యాడర్

హలో మంగళగిరి ఛలో పిఠాపురంకు పిలుపు

శతఘ్ని న్యూస్: శుక్రవారం ఉదయం మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం వద్ద జనవాణి కార్యక్రమంలో ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ చిల్లపల్లి శ్రీనివాసరావు పాల్గొని ప్రజల సమస్యలు విని అర్జీల స్వీకరించారు. అదే సమయంలో తాడేపల్లి నుండి వందలాదిగా కార్యకర్తలు తరలివచ్చి చిల్లపల్లిని కలిసి పవన్ కళ్యాణ్ తో దిగిన ఫోటో ఫ్రేమ్ ని బహూకరించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ.. దశాబ్ద కాలానికి పైగా ప్రజలకు నిస్వార్థ సేవ చేస్తున్న పవన్ కళ్యాణ్ ని విమర్శించే అర్హత జగన్ మోహన్ రెడ్డికి లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయి 151 నుండి 11 కి పడిపోయారని, ఇలా పవన్ కళ్యాణ్ ని విమర్శిస్తే సున్నాకి పడిపోతారని హెచ్చరించారు. మార్చి 14న జరిగే 12వ ఆవిర్భావ దినోత్సవానికి లక్షలాదిగా ప్రజలు తరలిరావాలని సూచించారు. తాడేపల్లి పట్టణ అధ్యక్షుడు అంబటి తిరుపతిరావు, జనసేన మంగళగిరి నియోజకవర్గ నాయకులు జొన్న రాజేష్, రాష్ట్ర ఐటీ కోఆర్డినేటర్ కోటేష్ బాబు ఆధ్వర్యంలో ఇంతమంది వచ్చి కలవడం ఆనందంగా ఉందని, మంగళగిరి నుండి బస్సు సౌకర్యం కల్పిస్తామని, తాడేపల్లి పట్టణ రూరల్ తో సహా మంగళగిరి నియోజకవర్గం వ్యాప్తంగా వీర మహిళలు, జనసైనికులు, విద్యార్థినీ విద్యార్థులు, కార్మికులు,కర్షకులు, పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు జనసైనికులు హలో మంగళగిరి ఛలో పిఠాపురం, జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో వందలాదిగా జనసైనికులు పాల్గొన్నారు.



## ఆల్ ఇండియా గో సంరక్షణ సమితి వారు ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులుగా అష్రఫ్



శతఘ్ని న్యూస్: మదనపల్లె, ఆల్ ఇండియా గో సంరక్షణ సమితి వారు ఆంధ్ర రాష్ట్ర అధ్యక్షులుగా అష్రఫ్ ని ప్రకటించినందుకుగాను అలాగే...వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్మెంట్ ప్రొటెక్షన్ కమీషన్ అతని సేవలు గుర్తించి కేంద్ర ప్రభుత్వం డాక్టరేట్ ఇచ్చినందుకుగాను శుక్రవారం మదనపల్లి, నీరుగట్టు వారి పల్లెల్లో జనసేన బిజెపి కాంగ్రెస్ మరియు వాజిద్ వారి స్నేహితులు మిట్స్ కాలేజ్ స్టూడెంట్స్ ఆధ్వర్యంలో అష్రఫ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ తరపున రీజనల్ కోఆర్డినేటర్ అనిత దారం హరి ప్రసాద్, టిడిపి తరపున రఘుపతి నాయుడు, వేమారెడ్డి కాంగ్రెస్ మదనపల్లె అధ్యక్షులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
శనివారం, 08 మార్చి 2025




# జనసేన ఆవిర్భావ దినోత్సవం ఉత్సవంలా జరుపుకుందాం: నాదెండ్ల మనోహర్




**జనసేన సభను విజయవంతం చేయాలి: సామినేని ఉదయభాను**

శతఘ్ని న్యూస్: విజయవాడ, బందర్ రోడ్డు, అమరావతి కన్వెన్షన్ నందు జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని ఈ నెల 14 వ తేదీన పిఠాపురం నియోజకవర్గం నందు నిర్వహించదలచిన ఆవిర్భావ దినోత్సవం వేడుక విజయవంతం చేయాలని కోరుకుంటూ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశం జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఏ.పి.ఐ.ఐ.సి డైరెక్టర్ అధ్యక్షతన ప్రారంభించారు, ముఖ్యఅతిధులుగా జనసేన పార్టీ పిఏసి చైర్మన్ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు జిల్లాలోని పార్టీ ముఖ్య నేతలు నియోజకవర్గ సమన్వయకర్తలు పాల్గొన్నారు. జనసేన పార్టీ పీఏసీ చైర్మన్ రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత పన్నెండేళ్ళగా జనసేన కార్యకర్తలు, వీరహిళలు పార్టీకి ఎంతో అండగా ఉన్నారని. గత ప్రభుత్వంలో ఎంత వేధించిన చెక్కుచెదరని ధైర్యంతో ఎదుర్కొన్నారని. పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ గారి నాయకత్వంకు నమ్మకంతో పనిచేశారని, జనసైనికులు అందరూ కలిసి ఈ పండగ ఉత్సవంలాగా జనసేన పార్టీ 12వ ఆవిర్భావసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను గారి నేతృత్వంలో జనసైనికులు అందరూ పార్టీ ఆవిర్భావ సభకి,హాజరు కావాలన్నారు. 2003వ సంవత్సరం నుండి సామినేని ఉదయభానుతో తనకున్న రాజకీయ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. రేపటినుండి కాకినాడ పిఠాపురం ప్రాంతాల్లోనే తాను పర్యటిస్తానని జనసైనికులకు తెలిపారు. ఈ సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను మాట్లడుతూ మార్చి 14 వతేది జరగబోవు 12 వ ఆవిర్భావ సభ కు ఎన్టీఆర్ జిల్లా నుండి వేలాదిగా తరలివెళ్ళబోతున్నామని స్పష్టం చేశారు.ఈ రాష్ట్రంలో జనసేన పార్టీ సత్తా ఈ ఎన్నికల్లో చూసామని అన్నారు. 100%స్ట్రైక్ రేట్ కలిగిన జనసేన పార్టీ మాత్రమేనని తెలిపారు.కనివిని ఎరుగని రితిలో జనసేన ఆవిర్భావ సభ జరగనుందనీ స్పష్టం చేశారు. జనసేన పార్టీ ఆవిర్భాగ సభ కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుందని తెలిపారు.ఇప్పటికే జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లాలో క్షేత్రస్థాయిలో బలోపేతం అవుతుందని అన్నారు. రాష్ట్రం నలుమూలల నుండి ప్రతి ఒక్క కార్యకర్త కదలిరావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు విజయవాడ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు, పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోతిరెడ్డి అనిత, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్లు రావి సౌజన్య, మల్లెపు విజయలక్ష్మి, సెంట్రల్ ఆంధ్ర జోన్ కన్వీనర్ బాడిత శంకర్, సెంట్రల్ ఆంధ్ర జోన్ కో కన్వీనర్ కె.ఎస్.ఎన్ మూర్తి, ఉమ్మడి కృష్ణ జిల్లా ఉపాధ్యక్షులు బొలియశెట్టి శ్రీకాంత్, నగర పార్టీ ఉపాధ్యక్షులు కామళ్ళ సోమనాథం, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొలిశెట్టి వంశీ కృష్ణ, తిరువూరు నియోజకవర్గ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు, నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్ళపల్లి రమాదేవి, జగ్గయ్యపేట నియోజకవర్గ సమన్వయకర్త బడిశ మురళీకృష్ణ, కార్పొరేటర్లు మహదేవ్ అప్పాజీ, మరుపిల్ల రాజేష్, అత్తులూరి పెదబాబు, నగర కమిటీ సభ్యులతో పాటు పలు డివిజన్ల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు, సోషల్ మీడియా సైనికులు కార్యకర్తలు అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.




# జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయండి: జనసేన కార్పొరేటర్లు పిలుపు

శతఘ్ని న్యూస్: ఈ నెల 14న జరగబోయే జనసేన ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని ఆపార్టీ కార్పొరేటర్లు, నాయకులు, పార్టీ వీర మహిళలు ఒంగోలులో పిలుపునిచ్చారు. శుక్రవారం ఒంగోలు లోని మాజీ మంత్రి జనసేన పార్టీ సీనియర్ నాయకులు బాలినేని కార్యాలయంలో పార్టీ ప్లీనరి పోస్టర్ ను ఆవిష్కరించారు. శుక్రవారం సందర్భంగా వారు మాట్లాడుతూ తొలుత అంతర్జాతీయ మహిళాదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. గత పుష్కర కాలం నుంచి జనసేన పార్టీ ఎన్నో ఆటుపోట్లు తట్టుకొని నేడు విజయతీరాలకు చేరిందని, ఆనందం వ్యక్తం చేశారు. మా ఆదినాయకులు పవన్ కళ్యాణ్ తో ఎంతో మంది కలసి ప్రయాణం చేశారని, అయితే కొందరు మధ్యలో ఆగిపోయారని, కొందరు వచ్చారని పేర్కొన్నారు. ఈరోజు నెల 14 వ తేది పిఠాపురంలో పార్టీ ఆవిర్భావ సభ జరుగుతుందని తెలిపారు. జిల్లా నుంచి పెద్దఎత్తున పార్టీ శ్రేణులు, పవన్ కళ్యాణ్ అభిమానులు తరలిరావాలని పిలుపు నిచ్చారు.పార్టీ నాయకులు బాలినేని సారధ్యంలో జిల్లా నలుమూలల నుంచి భారీగా ప్లీనరీకి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వెలనాటి మాదవరావు, కార్పొరేటర్లు మలగా రమేష్, ఈదర వెంకట సురేష్ బాబు, యనమదల నాగరాజు, నీలంరాజు సరోజ, తాడి కృష్ణలత, గోపాలరెడ్డి, గోలి లక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, నరహరి సాంబయ్య, పోకల నరేంద్ర, గంధం నరేష్, భూపతి రమేష్, పోకల వేణు, శేషగిరి, పోకల హనుమంతరావు, గోలి తిరుపతిరావు, నాగేశ్వరరావు, రాఘవ, అజీజ్, ప్రభాకర్ రావు తదితరులు పాల్గొన్నారు.



# జగన్మోహన్ రెడ్డి నిన్ను అధఃపాతాలానికి తొక్కేసిన మగాడు పవన్ కళ్యాణ్: వబ్బిన సత్యనారాయణ

శతఘ్ని న్యూస్: ఎస్.కోట, జగన్మోహన్ రెడ్డి నువ్వు ఎవరో ఈ ప్రపంచానికి తెలిసేలోపే పవన్ కళ్యాణ్ కష్టపడి పవర్ స్టార్ గా ఎదిగాడు నువ్వు రాజకీయంగా ఏ విధంగా అక్రమ సంపాదనతో, ఖూనీకోరు రాజకీయాలతో ఎలా పైకి వచ్చావో నీ తండ్రి శవాన్ని పక్కన పెట్టుకొని నువ్వు చేసిన కుటిల, నీచమైన శవ రాజకీయం అందరికి తెలుసు. పవన్ కళ్యాణ్ రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయినప్పటికీ తిరిగి ప్రజా సమస్యల మీద పోరాడి, తన కష్టార్జితాన్ని జనం కోసం ఖర్చుపెట్టి జనసేన పార్టీని జనంలోకి తీసుకెళ్లి ఆయన ఎమ్మెల్యేగా గెలిచి జనసేన పార్టీ తరఫున పోటీ చేసిన 21 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకొని 100% విజయం సాధించిన రాజకీయ దురంధరుడు. నిన్ను అధాపాతాళానికి తొక్కుతానని మీసం మెలేసి చెప్పి మరీ నిన్ను 11 సీట్లు కి పరిమితం చేసారు. నీకు అసెంబ్లీకి రావాలంటేనే, నీకు చమటలు పట్టించేలా చేసిన పవన్ కళ్యాణ్ గురించి ఇంకా నువ్వు సైకో లాగా మతిభ్రమించి ఈ పిచ్చి ప్రేలాపనలు పేలుతా ఉన్నావు. ప్రజలు నిన్ను, నీ పిచ్చి తుగ్లక్ పరిపాలనని భరించలేక



నీకు తగిన బుద్ధి చెప్పినా కానీ నీ ప్రవర్తన మార్చుకోకుండా ఒక ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తివి, నీ స్థాయిని మరిచి ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారి గురించి వ్యంగ్యంగా కార్పొరేటర్ కి ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అని మాటాడటం హేయమైన చర్య మరి నువ్వు కోడి కత్తికి ఎక్కువ గొడ్డలికి తక్కువ అని సభ్యసమాజమే కోడై కూసినా నీకు బుద్ధి రాలేదు నీకు రాబోయే రోజుల్లో మా జనసైనికులు, వీర మహిళలు నీకు తగిన రీతిలో బుద్ధి చెప్తారు ఖబడ్దార్ అని వబ్బిన సత్యనారాయణ అన్నారు.

# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శనివారం, 08 మార్చి 2025





## ఉంగుటూరులో ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం




శతఘ్ని న్యూస్: ఉంగుటూరు, ఈ నెల 14వ తేదీన పిఠాపురం వేదికగా జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించిన ఏర్పాట్ల నిమిత్తం ఉంగుటూరు నియోజకవర్గ ముఖ్య జనసేన నాయకులతో ఉంగుటూరు ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు సన్నాహక సమావేశం ఏర్పాటు చేసారు. మార్చ్ 14వ తేదీన పిఠాపురం వేదికగా భారీ స్థాయిలో నిర్వహించబోయే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు పెద్ద ఎత్తున నియోజకవర్గం నుండి కార్యకర్తలంతా తరలి రావాలని ఉంగుటూరు నియోజవర్గం శాసనసభ్యులు పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉంగుటూరు నియోజకవర్గ శాసనసభ్యులు వారి క్యాంపు కార్యాలయం నందు మార్చ్ 14వ తేదీన పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నియోజకవర్గం తరుపున ఏర్పాట్ల నిమిత్తం ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు అధ్యక్షతన నియోజకవర్గ జనసేన పార్టీ ముఖ్య నాయకులు, మండల, గ్రామాల అధ్యక్షులు, జనసైనికులు, వీర మహిళలతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధులుగా ఆర్టీసీ విజయవాడ జోనల్ ఛైర్మెన్ రెడ్డి అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సమావేశంలో భాగంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నియోజకవర్గం నుండి చెయ్యవల్సిన ఏర్పాట్ల గురించి ఎమ్మెల్యే ధర్మరాజు కార్యకర్తలతో చర్చించి వారికీ పలు సూచనలు చేశారు. అనంతరం ఆవిర్భావ సభకు సంబంధించి పవన్ కళ్యాణ్, ధర్మరాజుల ఛాయా చిత్రాలతో ఏర్పాటు చేసిన కార్ స్టిక్కర్లను రెడ్డి అప్పలనాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పార్టీ స్థాపించి 11 ఏళ్ళు పూర్తయి 12వ సంవత్సరంలోకి పెడుతున్న శుభసందర్భంగా పిఠాపురంలో నిర్వహిస్తున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో నియోజకవర్గం నుండి జనసైనికులంతా పెద్ద ఎత్తున పాల్గొనవలసిందిగా కోరారు. అదేవిధంగా ఇన్నాళ్లు యుద్ధలు పోరాటాలతో కూడిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలే చూశామని మొదటిసారి విజయోత్సవలతో కూడిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలో ఈ ఏడాది చూడబోతున్నాం అని తెలిపారు. గత పదేళ్లుగా ఎటువంటి స్వార్ధం లేకుండా రాష్ట్ర ప్రజల మేలుకోరి పవన్ కళ్యాణ్ ఎన్నో పోరాటలు చేశారని దీనిలో భాగంగానే ఎన్నో ఓటములు, అడ్డంకులు ఎదుర్కొని అయన ప్రజాల కోసం ముందుకు కదిలారని వారితో స్ఫూర్తి, ఆశయసాధనలో జనసైనికులు పదేళ్ల పాటు ఒకపక్క ప్రజలకు సేవ చేస్తూ, మరొకపక్క గత పాలకుల దాడుల గురయ్యారని అన్నారు. ఈ పోరాటాల ఫలితమే ప్రజల ఆశీర్వాదాలతో నేడు రాష్ట్ర ప్రజాల ఆకాంక్షలకు అనుగుణంగా పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ప్రజలు, రాష్ట్రం కోసం పనిచేసే భాగ్యం మనందరకి కలిగిందని పేర్కొన్నారు.

## నాదెండ్ల మనోహర్ ను విమర్శించే నైతిక అర్హత అంబటికి లేదు: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో ఎక్కడా ఎలాంటి మచ్చ లేని జనసేన నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ ని విమర్శించే నైతిక అర్హత అధికారాన్ని అడ్డం పెట్టుకొని పేదల సహాయ నిధిలో సైతం అవినీతికి పాల్పడి శవాలపై పేలాలు ఏరుకున్న వైసీపీ నేత అంబటి రాంబాబుకి లేదని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. నాదెండ్ల మనోహర్ బియ్యం దొంగ అంటూ అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలపై అయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజాధనాన్ని దోచుకున్న గజ దొంగలెవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసంటూ వ్యాఖ్యానిచారు. జగన్ విసిరే అవినీతి మెతుకులకు ఆశపడే వైసీపీ నేతలు జనసేనపై అసందర్భ విమర్శలు చేస్తున్నారంటూ ధ్వజమెత్తారు. శుక్రవారం అయన పార్టీ కార్యాలయంలో జనసేన శ్రేణులతో కలిసి విలేకరులతో మాట్లాడారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు పేదల బియ్యాన్ని పంది కొక్కులా తిన్న వైసీపీ నేతలకు ఇంకా కడుపు నిండలేదని మండిపడ్డారు. పౌర సరఫరాల శాఖా మంత్రిగా నాదెండ్ల మనోహర్ పదవీ బాధ్యతలు స్వీకరించాక బియ్యం మాఫియాపై ఉక్కుపాదం మోపారన్నారు. దీంతో వైసీపీ దొంగల ముఠా ఉక్కిరిబిక్కిరి అవుతూ నాదెండ్లపై అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. నాదెండ్ల మనోహర్ నిజాయితీ, నిబద్ధతకు, నమ్మకానికి నిలువెత్తు నిదర్శనమన్నారు. అంబటి నీచ చరిత్ర తెలిసిన ప్రజలు అయన వ్యాఖ్యలను చూసి చీదరించుకుంటున్నారని దుయ్యబట్టారు. జనసేన నేతలు మామిడి రామారావు, దాసరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజలు దిమ్మదిరిగే తీర్పు ఇచ్చి ఛీ కొట్టినా జగన్ రెడ్డికి కానీ ఆ పార్టీ నేతలకు కానీ ఇంకా సిగ్గురాకపోవటం శోచనీయమన్నారు. తమ ఉనికిని కాపాడుకునేందుకే వైసీపీ నేతలు పవన్ కళ్యాణ్ పై, జనసేన నేతలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆగ్రహం చేశారు. ప్రజలు వైసీపీని ఇక క్షమించరని భవిష్యత్ లో రాష్ట్రంలో వైసీపీ ఉనికే ఉండదని జోస్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, మెహబూబ్ బాషా, కోలా అంజి, పసుపులేటి నరసింహారావు, వడ్డె సుబ్బారావు, నందూరి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఆవిర్భావ సభ లాజిస్టిక్ కమిటీ సభ్యులుగా యల్లటూరు



శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం, మార్చి 14వ తేదీన పిఠాపురంలో నిర్వహించే జనసేన ఆవిర్భావ సభ నిర్వహణకు పార్టీ నిర్వహించిన అంతర్గత సమీక్షలో ముఖ్యమైన లాజిస్టిక్ కమిటీ లో రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజుని కమిటీ సభ్యులుగా సముచిత స్థానం కల్పించిన జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ రాజంపేట జనసేన పార్టీ జనసైనికులు, జనసేన నాయకులు, వీరమహిళల తరపున యల్లటూరు శ్రీనివాస రాజుకి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ వేడుకలను యల్లటూరు శ్రీనివాస రాజు ఆద్వర్యంలో రాజంపేట నుండి విజయవంతం చేయవలెనని యల్లటూరు శ్రీనివాస రాజు మీడియా కో-ఆర్డినేటర్ చింతల శివ పిలుపునిచ్చారు.

## కఠినంగా శిక్షించాలి..!



శతఘ్ని న్యూస్: రాజోలు, అంతర్వేది స్వామి వారి కళ్యాణ మహోత్సవానికి సంబంధించి కట్టిన స్వామివారి ఫోటోతో ఉన్న ఫ్లెక్స్ పైన అన్యమత ప్రచార పత్రికలు అంటించడం జరిగింది. ఇలాంటి విషయాలు మళ్లీ పునరావృతం కాకుండా ఇలాంటి పనులు చేసిన వారిని కఠినంగా శిక్షించాలని పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు ఎంపీటీసీ బైరా నాగరాజు, దంగేటి బాబీ, పోతురాజు సురేష్, పొన్నాల విజయ్, దాసరి వాసు, సుబ్రహ్మణ్యం, కైలు వీరబాబు, బంధన ప్రసాద్, ఎం సాయి, సత్తిబాబు, నాని మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 08 మార్చి 2025




## మైదుకూరులో "ఛలో పిఠాపురం" ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: మైదుకూరు, మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న "ఛలో పిఠాపురం" మరియు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ సభకు విజయవంతంగా నిర్వహించేందుకు, పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి మార్గదర్శకత్వం అందించేందుకు కడప జిల్లా మైదుకూరు నియోజకవర్గంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కోఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ హాజరై, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు "ఛలో పిఠాపురం" పోస్టర్ ఆవిష్కరణ చేసి అనంతరం జనసేన నాయకులు, కార్యకర్తలతో ముఖ్యమైన అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ "ఛలో పిఠాపురం" కార్యక్రమం పార్టీ రాజకీయ ప్రస్థానంలో కీలకమైన ఘట్టమని, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పిఠాపురంకు మైదుకూరు నియోజకవర్గం నుంచి జనసైనికులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద ఎత్తులో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ ఆవిర్భావ సభకు నిర్వహించిన కడప పార్లమెంట్ సమన్వయకర్త తాతంశెట్టి నాగేంద్ర, మైదుకూరు నియోజకవర్గం ఇంచార్జ్ పందిటి మల్హోత్రా, ఉమ్మడి కడప జిల్లా ప్రచార కమిటీ కో–ఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, కడప నగర అధ్యక్షులు బోరెడ్డి నాగేంద్ర, అజయ్ వర్మ, అశోక్, ఆలీ మరియు జనసైనికులు, మైదుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు, పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పుంగనూరులో ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం



శతఘ్ని న్యూస్: పుంగనూరు, జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుక మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరుగుతున్న నేపథ్యంలో నాయకుల్ని, కార్యకర్తల్ని సమన్వయ పరిచేందుకు రాజంపేట పార్లమెంటు నియోజకవర్గాల పరిధిలో కార్యకర్తల సమావేశాలు ఏర్పాటు చెయ్యడం జరిగింది. అందులో భాగంగా పుంగనూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాజంపేట పార్లమెంటు ఇంచార్జ్ అతికారి కృష్ణకి పుంగనూరు నియోజకవర్గ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ చిన్నా రాయల్, నాయకులు వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అతికారి కృష్ణ మాట్లాడుతూ మార్చి 14న పిఠాపురంలో జరిగే ఆవిర్భావ సభకు కార్యకర్తలు నాయకులు వీరమహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని పిలుపునిచ్చారు. పండుగ వాతావరణంలో ఈసారి సభ ఉంటుందని అధక్షులు పవన్ కళ్యాణ్ వేదికపై నుండి దిశానిర్దేశం చేస్తారని లక్షల్లో కార్యకర్తలు, నాయకులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. అనంతరం చలో పిఠాపురం పోస్టర్స్ విడుదల చేశారు. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని మండలాల, గ్రామ పంచాయతీల నుండి జనసేన నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జన ఔషది దినోత్సవం..!



శతఘ్ని న్యూస్: అమలాపురం ఏరియా ఆసుపత్రిలో జరిగిన 7వ జన ఔషది దినోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మరియు అముడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు హాజరై మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మట్టా ప్రభాకర్, శ్రీమతి అధికారి జయ వెంకటలక్ష్మి, పొలమూరి ధర్మపాల్, అధికారి బాబ్జి, నల్లా చిట్టి, వలవల శివ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఛలో పిఠాపురం జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ల ఆవిష్కరణ



శతఘ్ని న్యూస్: అన్నమయ్య జిల్లా టి. సుండుపల్లి మండల కేంద్రంలో కూటమి నేతలు జనసైనికులతో కలిసి ఛలో పిఠాపురం అనే పోస్టర్లు చేతపట్టుకుని నినాదాలు చేస్తూ.. జనసేన 12వ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్లను ఆవిష్కరించారు. మార్చి14వ తేదీన12వ జనసేన ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేనపార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మాట్లాడుతూ గతంలో కలిసి పోరాటాలు చేశాం. పిఠాపురం చిత్రాడలో కలిసి ఉత్సవం జరుపుకుందామంటూ పిలుపునిచ్చారు. తదనంతరం జనసేన ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు ఎమ్మెల్యే కోటాలో జనసేన తరపున ఎమ్మెల్సీగా నామినేషన్ దాఖలు చేసిన సందర్భంగా అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం భాగస్వామ్యంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చొరవతో మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌరవనియులైన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారధ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి వర్గంలో కూడా భాద్యతలు స్వీకరిస్తారన్నారు. అలానే ఇటీవల పులివెందుల ఎమ్మెల్యే మరియు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని సామాజిక మాధ్యమాల్లో పవన్ కళ్యాణ్ గురించి మీడియా వారు అడిగిన ప్రశ్నలకు ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ కు ఎక్కువ ఎమ్మెల్యేకు తక్కువ అని వ్యాఖ్యానించారంటూ.. ఆ విషయంపై రామ శ్రీనివాస్ స్పందిస్తూ గతంలో ప్రజలు ఇచ్చిన అవకాశం సద్వినియోగం చేసుకోలేకపొగా అధికార దాహానికి దాసోహమై ఎమ్ మాట్లాడాలనో తెలిక మతి స్థిమితం లేని మాటలతో పవన్ కళ్యాణ్ ని ఏ ఒక్కరు కూడా తక్కువ చెయ్యలేరని హెచ్చరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగనంటే విధ్వంసం! పవనంటే అభివృద్ధి అంటూ బదులిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, కూటమి శ్రేణులు, మాజీ ఎంపీటీసీ నంద్యాల రామయ్య, మండల బలిజసంగం ప్రధాన కార్యదర్శి సి రామంజులు, నీటిసంగం అధ్యక్షులు టి. ఆనంద్ రెడ్డి, సుబ్బరాజు, మహ్మద్ రఫీక్, ఛాన్ భాష, ధనుంజయ, నాగేంద్ర, హరికృష్ణ, రవీంద్ర, సురేష్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## వెలగలేరు రెగ్యులేటర్ పరిశీలన

శతఘ్ని న్యూస్: ఎన్టీఆర్ జిల్లా, కొండపల్లి, శాంతినగర్, కవులూరు ప్రాంతాల్లో ఇటీవల వరదలకు బుడమేరులో గండ్లు పడిన ప్రాంతాన్ని, అనంతరం వెలగలేరు రెగ్యులేటర్ ను జిల్లా కలెక్టర్ లక్ష్మి షా, జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి అక్కల రామ మోహన్ రావు (గాంధీ) శుక్రవారం పరిశీలించడం జరిగింది. అనంతరం రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. బుడమేరు కరకట్ట పటిష్టతకు సంబందిత శాఖల అధికారులకు లక్ష్మీ షా సూచనలివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపల్లి, కవులూరు, వెలగలేరు నాయకులు, రైతులు పాల్గొన్నారు.



## జగన్ మాట తీరు మార్చుకోవాలి: షేక్ సుభాని



శతఘ్ని న్యూస్: ఉదయగిరి, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ను ఇటీవల మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వ్యంగ్యంగా మాట్లాడటం సహేతుకం కాదని, గురివింద గింజ సామెతలా జగన్ వ్యాఖ్యలు ఉన్నాయని, వింజమూరు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు ఎస్.కె సుభాని ఘాటుగా విమర్శించారు. అయన మాట్లాడుతు పవన్ కళ్యాణ్ కార్పొరేటర్ కు ఎక్కువ, ఎమ్మెల్యేకి తక్కువ అని సంబోధించడం తన వ్యక్తిత్వని గుర్తు చేస్తుందని విమర్శించారు. ముఖ్యమంత్రిగా వెలగబెట్టిన నీవు కనీసం ప్రతిపక్ష హోదా కూడా నోచుకోని నీ పార్టీ ఉప ముఖ్యమంత్రిని తక్కువ చేసి మాట్లాడటం భావ్యం కాదని, ప్రస్తుతం నీ స్థాయి ఏమిటో గుర్తు చేసుకుని మాట్లాడాలని ఎస్.కె సుభాని పేర్కొన్నారు. హోదాలు, స్థాయి, విలువలు ఏలాంటివో ఒక్కసారి గుర్తు చేసుకొని మాట్లాడితే బాగుంటుందని ఎస్.కె సుభాని చురకలు అంటించారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

SRI TV






శనివారం, 08 మార్చి 2025


## ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేద్దాం: డా.వంపూరు గంగులయ్య



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ నిర్వహణ ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించారు. పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన సన్నాహక ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పిఠాపురంలో చిత్రాడలో జరగబోయే జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేద్దామని డా.వంపూరు గంగులయ్య పిలుపునిచ్చారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మార్చి 14వ తేదీన పిఠాపురంలోని చిత్రాడలో జరగబోయే ఈ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవానికి జనసేన పార్టీకి చెందిన ప్రతి జనసేన శ్రేణులు వేడుకల్లో పాల్గొనాలని, జనచైతన్యమే జనసేన ఆశయమనీ, దగాపడ్డ పేదల పక్షాన నిలిచి, వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా.వంపూరు గంగులయ్య పేర్కొన్నారు. పిఠాపురంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ అందరికీ పండుగ రోజని, ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి జనసైనికుడు, వీర మహిళలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఆవిర్భావమే ఒక ప్రభంజనమని, జనసేన ప్రయాణం ఒక ప్రేరణ అని అభివర్ణించారు. ప్రత్యర్థుల విమర్శలను, ఇబ్బందులను సైతం లెక్క చేయక నిలబడి, కలబడి 100%స్ట్రైక్ రేటుతో విజయబావుట ఎగురవేసిన పార్టీ జనసేన పార్టీ అని పేర్కొన్నారు. అరకు నియోజకవర్గం ఇంచార్జ్ శెట్టి చిరంజీవి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ ఆశయాలను అనుగుణంగా కదిలే లక్షలాదిమంది జనసైన్యం జనసేన పార్టీ సొంతమని ఆయన వెల్లడించారు. పిఠాపురంలో జరిగే జనసేనపార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసి మరోసారి జనసేన పార్టీ శక్తిని దేశానికి చాటుదామని గంగులయ్య పిలుపునిచ్చారు. ఈ ఆవిర్భావ సభ విజయవంతం చేయడంపై శ్రేణులకు దశా దిశానిర్దేశం చేయడం జరిగింది. అనంతరం జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం పోస్టర్లను జన శ్రేణులతో కలిసి ఆవిష్కరించిన డా.వంపూరు గంగులయ్య ఆవిర్భావ సభకు వచ్చే జనసేన నాయకుల వివరాలు వాహన సదుపాయాలపై మండల మరియు జిల్లా,నియోజకవర్గాల నాయకులతో చర్చించారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ జయప్రదం చేయాలని, క్రమశిక్షణతో పండుగల చెయ్యాలని యావత్ దేశానికి జనసేన పార్టీ ఆవిర్భావ సభ గర్వించేలా ఈ సభ ఉండాలని జనసేన శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, పాడేరు, ఐటీ ఇంచార్జ్ సాలేబు అశోక్, ఐటీ టీమ్ కో-ఆర్డినేటర్ సీ.హెచ్.అనిల్ కుమార్, అరకు పార్లమెంట్ ఎక్సిక్యూటివ్ కమిటీ సభ్యులు గొర్లె వీర వెంకట్, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీకృష్ణ, జి మాడుగుల మండల అధ్యక్షులు మసాడి బీమన్న, గూడెం మండల అధ్యక్షులు కోయ్యం బాలరాజు, చింతపల్లి మండల అధ్యక్షులు వంతాల బుజ్జి బాబు, కొయ్యూరు మండల అధ్యక్షులు జి.లక్ష్మణ్, అరకు వ్యాలీ మండల అధ్యక్షులు అల్లంగి రామకృష్ణ, డంబ్రిగూడ మండల అధ్యక్షులు సీదరి దనేశ్వర్ రావు, పెదబయలు మండల అధ్యక్షులు కిల్లో బాబూరావు, పాడేరు టౌన్ ప్రెసిడెంట్ మజ్జి నగేష్, పాడేరు మండల ఉపాధ్యక్షులు ఎస్ భూపాల్, కార్య నిర్వహణ సభ్యులు వంపూరు సురేష్, మండల సీనియర్ నాయకులు పాంగి శివాజీ, మదేల నాగేశ్వరావు, తల్లె త్రిమూర్తులు, అప్పలరాజు, గూడెం మండల ఐటీ ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్ (సిద్దు) మరియు జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు జనసైనికులు జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభను విజయవంతం చేయండి: డా.ఘంటసాల వెంకటలక్ష్మి

శతఘ్ని న్యూస్: జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం హోదాల్లో పార్టీ పెట్టి 12 సంవత్సరాల తరువాత, నేడు అధికారంలో భాగం పంచుకుంటూ ఒక పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా ఏర్పడిన తరువాత,మార్చి 14 వ తేదీన పిఠాపురంలోని చిత్రాడలో జరగబోయే ఈ ఆవిర్భావ దినోత్సవ మహోత్సవానికి జనసేన పార్టీకి చెందిన ప్రతి కార్యకర్త వేడుకల్లో పాల్గొనే విధంగా పార్టీ ఏర్పాటు చేయబడిందని, జన చైతన్యమే జనసేన ఆశయమనీ, దగాపడ్డ పేదల పక్షాన నిలిచి, వారి సమస్యలపై సాగించిన పోరుకు ఫలితంగానే జనసేన పార్టీకి అపూర్వ ఆదరణ లభిస్తుందని దెందులూరు ఇంచార్జ్ డా. ఘంటసాల వెంకటలక్ష్మి అన్నారు. శుక్రవారం దెందులూరు నియోజకవర్గాల నాయకులతో వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో ఏలూరు జనసేన పార్టీ ఆఫీస్ నందు నాయకులు, కార్యకర్తలతో సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గాల సమన్వయకర్త, ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా రెడ్డి అప్పల నాయుడు మాట్లాడుతూ పిఠాపురంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ ప్రతి ఒక్కరికి పండుగ రోజనీ, ఈ సభను విజయవంతం చేయడానికి ప్రతి జన సైనికుడు, వీర మహిళలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన పార్టీ ఆవిర్భావమే ఒక ప్రభంజనమని, జనసేన ప్రయాణం ప్రజా సమస్యలపై పోరాడే ఒక యుద్ధ నౌక అని ఘంటసాల వెంకటలక్ష్మి అన్నారు ప్రత్యర్థుల విమర్శలను, ఇబ్బందులను సైతం లెక్క చేయక నిలబడి, కలబడి 100% విజయబావుట ఎగరవేసిన పార్టీ జనసేన పార్టీ అని పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా కదిలే లక్షలాదిమంది సైన్యం జనసేన పార్టీ సొంతమని ఆయన వెల్లడించారు. ప్రజలకు కల్లబొల్లి కథలు చెప్పి మోసగించే నేతలను జనసేన నాయకులు నిలదీశారని, ప్రతి సమస్యలపై జనసేన పార్టీ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారని ఆయన గుర్తు చేశారు. జనసేన పార్టీ ఆవిర్భావ సభ విజయవంతానికి 254 మందితో వేసిన 14 కమిటీలు ప్రజల్లోకి వెళ్తున్నాయని తెలిపారు. పిఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేసి మరోసారి జనసేన పార్టీ శక్తిని దేశానికి చాటుదామని వెంకటలక్ష్మి పిలుపునిచ్చారు.




## సమాజంలో సహనానికి, ఓర్పుకు పెట్టింది పేరు మహిళలే



**మహిళలు ఎక్కడ గౌరవించ బడతారో, దేవతలు అక్కడ పూజింప బడతారన్న వి.సి. ఏ.కే.యూలో ముందస్తుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు.**

శతఘ్ని న్యూస్: సమాజంలో సహనానికి, ఓర్పుకి పెట్టింది పేరు మహిళలేనని, ఏటువంటి మహిళలు ఎక్కడైతే పూజింప బడతారో, అక్కడ దేవతలు వర్ధిల్లుతారని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలను ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో ముందస్తుగా శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ముందుగా ముఖ్య అతిథిగా విచ్చేసిన వి.సి ప్రొఫెసర్ మూర్తి, ప్రత్యేక అతిథిగా పాల్గొన్న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒంగోలు డి.ఐ.జి డాక్టర్ పుష్పలత, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు తదితరుల ఆద్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ డి.వి.ఆర్.మూర్తి మాట్లాడుతూ రెండవ ప్రపంచ యుద్ధానంతరం బాధితులను, బాధిత కుటుంబాలను ఆదుకున్నది ఆనాటి రోజుల్లో మహిళలే అని ఆయన గుర్తు చేశారు.1950 సంవత్సరం తర్వాత మహిళలకు అన్ని రంగాలలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.నేడు స్త్రీలు సమానత్వం కోసం కృషి చేస్తున్నారని, నేటి సమాజంలో సగ భాగమైన మహిళలను గౌరవించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఆనాటి రోజుల్లో ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే నినాదంతో మహిళలు విద్యా విషయాల్లో ముందు వరుసలో వుండే వారని, అయితే నేడు ఇంటికి వెలుగు ఇల్లాలు అనే సామెత సమాజంలో గణనీయమైన ప్రాచుర్యాన్ని పొందినట్లు ఆయన అన్నారు.ప్రత్యేక అతిథిగా విచ్చేసిన స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ఒంగోలు డి.ఐ.జి. డాక్టర్ పుష్పలత మాట్లాడుతూ ఓర్పు, సహనం అనేవి రెండు కూడా మహిళలకు బాల్యం లోనే అమ్మ ద్వారా అలవడు తాయని, సదరు అమ్మ కూడా స్త్రీ మూర్తి కావడం సంతోషించ దగిన విషయమని ఆమె పేర్కొన్నారు. మారిన కాలానికి అనుగుణంగా మహిళలు కూడా విద్యా, వైద్య, ఉపాధి, పారిశ్రామిక రంగాల్లో అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు.మరొక ప్రత్యేక అతిథి, ఒంగోలుకు చెందిన ఆయుష్ విభాగం వైద్యురాలు డాక్టర్ భ్రమరాంబ సభికులను ఉద్దేశించి మాట్లాడుతూ మహిళలు వృద్ధి చెందడానికి స్వయం నమ్మకం ఎంతో అవసరమని, ప్రతి ఒక్క మహిళలో శరీరం, మనస్సు ఏకాగ్రతగా ఉండాలంటే ధ్యానం చేయడం, ఆసనాలు వేయడం ఎంతో మంచిదని ఆమె మహిళలకు సూచించారు.సభాధ్యక్షుడు,ఆంధ్ర కేసరి యూనివర్శిటీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజ మోహన్ రావు మాట్లాడుతూ పురాతన కాలం నుంచి మహిళలు ఎంతగానో గౌరవించబడుతూ ఉన్నారని, ఆనాటి రోజుల్లో స్త్రీ జనోద్ధరణ కోసం అనేక మంది సంఘ సంస్కర్తలు తమ శక్తి సామర్థ్యాలను వినియోగించి కృషి చేశారని అన్నారు. పూర్వ కాలం నుంచి అఖండ భారతావని వెనుక బడటానికి వర్ణ వ్యవస్థ, స్త్రీల అసమానతలే ప్రధాన కారణమని ప్రముఖ చరిత్రకారుడు జే.ఎస్.మిల్ పేర్కొన్న విషయాన్ని ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాజ మోహన్ రావు సమావేశంలో వెల్లడించారు. ఇంకా ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎన్ నిర్మలా మణి, సి.డి.సి డీన్ ప్రొఫెసర్ సోమ శేఖర, ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీ దేవి,ఎన్.ఎస్.ఎస్ కో ఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవ్ కుమార్, నాన్ కాన్ఫిడెన్షియల్ విభాగం పి.జి కో ఆర్డినేటర్ డాక్టర్ ఆర్. శ్రీనివాస్, ఎం.ఎడ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ అమృతవల్లి లతో బాటు బోధన, బోధనేతర సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఆద్వర్యం లో ప్రత్యేక అతిథులుగా హాజరైన డాక్టర్ పుష్పలత, డాక్టర్ భ్రమరాంబలతో పాటు యూనివర్శిటీ నందు పనిచేస్తున్న మహిళా ఉద్యోగులలో అన్ని స్థాయిలలో పని చేస్తున్న మహిళలను ప్రత్యేకంగా సన్మానించి, మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శనివారం, 08 మార్చి 2025








## జగన్ రెడ్డి అభివృద్ధికి తక్కువ అవినీతికి ఎక్కువ..!

శతఘ్ని న్యూస్: ఏలూరు, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడే అర్హత జగన్ రెడ్డికి లేదని ఏపీఎస్ఆర్టీసీ జోనల్ చైర్మన్ ఏలూరు జనసేన ఇన్చార్జి రెడ్డి అప్పలనాయుడు, రాష్ట్ర కార్యదర్శి మరియు దెందులూరు సమన్వయకర్త ఘంటసాల వెంకటలక్ష్మి విమర్శించారు. శుక్రవారం ఏలూరు జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పై జగన్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను మేము ఖండిస్తున్నామన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభంజనంతో ఐదు కోట్ల మంది ప్రజాభిమానం చూరగొని సంవత్సర కాలంగా, సుపరిపాలన అందిస్తున్న జనసేన పార్టీ అధ్యక్షులు, మా ప్రియతమ నాయకులు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పై కార్పోరేటర్ కీ ఎక్కువ ఎమ్.ఎల్.ఏ కి తక్కువ అని మీడియా సమావేశంలో వ్యాఖ్యానించిన పులివెందుల పిల్లి, అవినీతి పుత్రుడు జగన్ రెడ్డి చేసిన చౌకబారు వ్యాఖ్యలు అర్ధరహితమని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో పరిపాలనను గాలికి వదిలేసి, మద్యం కుంభకోణాలు, ఇసుక కమిషన్లతో రాష్ట్రాన్ని సర్వం దోచుకున్న జగనాసురుడు, నేడు ఊకదంపుడు అబద్దాలు చెప్తే వినే పరిస్థితిలో ప్రజలు లేరని విమర్శించారు. అధికారం పోయి, ప్రతిపక్ష హోదా లేక, అసలు ఏమి చేయాలో తెలియక, పవన్ కళ్యాణ్ ను విమర్శిస్తే ఇక జగన్ రెడ్డికి ఎర్రగడ్డ ఆసుపత్రిలో బెర్త్ ఖాయంగా ఉందని రాష్ట్ర ప్రజలంతా చర్చిస్తున్నారన్నారు. తాజాగా జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కనీసం వైసీపీ తరఫున అభ్యర్థులను నిలపలేని దద్దమ్మ జగన్ రెడ్డి. ఇప్పటికైనా జనసేన పార్టీ పై, జనసేన నాయకులపై విమర్శలు మానుకోవాలని, నువ్వు అసెంబ్లీకి రానప్పుడు నీ ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేసి సన్యాసం తీసుకోవాలని రెడ్డి అప్పల నాయుడు సూచించారు. జగన్ రెడ్డి చాలా రోజుల తరువాత బయటకు వచ్చి నేను కూడా బ్రతికే ఉన్నానని మీడియా ముందుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. నిన్ను గతంలో ప్రజలు 151 సీట్లు ఇచ్చి ముఖ్యమంత్రిని చేస్తే ప్రజలను విస్మరించావు, కాబట్టే నిన్ను 11 సీట్లకు పరిమితం చేశారని ఆయన విమర్శించారు. ఇలాంటి చరిత్ర రాష్ట్రంలో జగన్ రెడ్డికి తప్ప ఎవరికి లేదన్నారు. 2024 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో, ప్రజలు జగన్కు 11 సీట్లే ఇచ్చిన, అతనిలో ఇంకా మార్పు రాలేదని, రాష్ట్రంలో వైసీపీకి ప్రజలు బుద్ధి చెప్పిన వారు మారలేదన్నారు. జగన్ రెడ్డి జనసేన పై విమర్శలు చేయడం సిగ్గుచేటని దుయ్యబట్టారు. ఇకనైనా జగన్ రెడ్డి ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడాలని ఆయన హెచ్చరించారు. లేదంటే జనసైనికుల ఆగ్రహానికి గురికాక తప్పదు అన్నారు. మీడియా సమావేశంలో మాజీ డిప్యూటీ మేయర్ శిరిపల్లి ప్రసాద్, సీనియర్ నాయకులు నారా శేషు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, కలపాల ప్రేమ్ కుమార్, నగర అధ్యక్షులు నగిరెడ్డి కాశీ నరేష్, ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, మీడియా ఇంచార్జి జనసేన రవి తదితరులు పాల్గొన్నారు.

## ధైర్యానికి కేరాఫ్ జనసేన.. దొంగల ముఠాకి కేరాఫ్ వైసిపి: గాదె

శతఘ్ని న్యూస్: గుంటూరు, శుక్రవారం లాడ్జి సెంటర్లో ఉన్న జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరావు పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ పార్టీలో విదూషకుడిగా మారిపోయి అంబటి రాంబాబు నీతి వాక్యాలు చెబుతున్నాడు అని అన్నారు. మొన్న జగన్మోహన్ రెడ్డి పవన్ కళ్యాణ్ గురించి మాట్లాడటం, నిన్న అంబటి రాంబాబు మంత్రి నాదెండ్ల మనోహర్ గురించి మాట్లాడటం చూస్తే మతి ఉండే మాట్లాడుతున్నారా అని అనుమానం కలుగుతోంది అని విమర్శించారు. వైసీపీ పార్టీ ఎమ్మెల్యేలు, జగన్ ఎవరెవరో వ్రాసిన పేపర్లు చదువుతూ ఏదో నోరుజారీ మాట్లాడిన మాట వాస్తవం కాదా అని ప్రశ్నించారు. దీనిపై అంబటి రాంబాబు ఏదో మహా నీతిమంతుడులాగా మాట్లాడటం చూస్తే దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని అన్నారు. వైసిపి నాయకులకు అసెంబ్లీలో మాట్లాడడానికి అవకాశం ఉందని, వారు ప్రజాస్వామ్యబద్ధంగా ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారని అలాంటి వ్యక్తులు బడ్జెట్ గురించి మాట్లాడితే అసెంబ్లీలో మాట్లాడాలి కానీ బయట మాట్లాడటం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వ జీతభత్యాలు మాత్రం వైసిపి ఎమ్మెల్యేలు కావాలని ప్రజల గురించి మాట్లాడానికి మాత్రం మరి అసెంబ్లీకి వెళ్లే ధైర్యం లేదని అన్నారు. జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీకి వెళ్లి బడ్జెట్ మీద లేదా కనీస వారు గెలిచిన నియోజకవర్గాలు ఏమైనా సమస్యలు ఉంటే వాటిని మాట్లాడే ప్రయత్నం కూడా కనీసం చేయట్లేదని, ముందు వెళ్లి మాట్లాడితే కదా సమయం ఎంత ఇస్తారు అని తెలిసేది. అంతేగాని వెళ్ళకుండా మీడియా ముందు కూర్చొని నంగనాచి మాటలు చెప్పడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. నిన్న అంబటి జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహర్ మీద అవాకులు చవాకులు పేలడం చూస్తే ఎంత బుద్ధిహీనులో అర్థం అవుతుంది. వారి మాటలు విని అంబటి రాంబాబుని రాష్ట్ర ప్రజలు బఫూన్ లగా చూస్తున్నారు అని అన్నారు. అసలు నాదెండ్ల మనోహర్ ని అనే స్థాయి అంబటి రాంబాబుకి ఉందో లేదో ఆలోచించుకొని మాట్లాడాలని అన్నారు. కనీసం ఆయన పక్కన నిలబడడానికి కూడా పనికిరాని అంబటి రాంబాబు మీడియా ముందుకొచ్చి దీర్ఘాలు తీస్తూ డైలాగులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. గతంలో రాంబాబు గారు మంత్రిగా చేసిన అరాచకాలు మీరు వెలగబెట్టిన బాగోతాలు అందరికీ తెలుసని, పేద పిల్లలు ప్రాణాలు కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న వారి కుటుంబానికి సిఎంఆర్ఎఫ్ కింద వచ్చిన చెక్కులలో కూడా సగం డబ్బులు డిమాండ్ చేసిన నీతిలేని నాయకుడని, దొంగ లాటరీ టికెట్లు అమ్ముకున్న బ్రతుకు నీది అని అంబటిపై విరుచుకుపడ్డారు. అలాగే అక్రమ మైనింగ్ విషయంలో అప్పటి గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి నువ్వు గీత గీసుకొని కొట్టుకున్న సంగతి మరచిపోయావా అని ప్రశ్నించారు. అలాగే రేషన్ బియ్యం అక్రమంగా అమ్ముకున్న మీ వాళ్ళను పట్టుకుంటే అది మసి పూసి మారేడుకాయ చేయటానికి మీ మీడియాలో మాట్లాడటం చూస్తే ప్రజలు కండ్రించి మీ మొహం మీద ఉమ్మేస్తున్నారు అని అన్నారు. గతంలో రేషన్ బియ్యం విషయంలో మీరు చేసిన దోపిడీని బయటపెట్టి రేషన్ బియ్యాన్ని సక్రమంగా ప్రజలకు అందించే విధంగా మనోహర్ చర్యలు చేపడుతుంటే, అవి చూసి మీరు తట్టుకోలేక మీ ఛానల్ మీ పేపర్ ముందుకు వచ్చి నోటికి వచ్చినట్టు వాగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. వైసిపి పాలనలో స్కీములు అన్ని స్కాములు తప్ప ఏమైనా ఉన్నాయా, ఉంటే చర్చకు వచ్చే దమ్ముందా అని సవాల్ విసిరారు. అలాగే జన సైనికులు చేస్తున్న విమర్శలపై రాంబాబు వెటకారంగా మాట్లాడుతున్నారని, తమకు అంతకంటే వెటకారంగా మాట్లాడటం వచ్చని అన్నారు. జనసేన పార్టీ సిద్ధాంతాలతో నడుపుతున్న పార్టీ అని ఏ రోజు కూడా తాము వైసిపి వాళ్ళలాగా పనికట్టుకొని విమర్శించమని, ఎప్పుడైతే వైసీపీ వాళ్లు తమని విమర్శిస్తారో అప్పుడు మాత్రమే జనసేన పార్టీ స్పందించిందని అన్నారు. ఆ స్పందన చూసి తట్టుకోలేక సమాధానం చెప్పలేక రాంబాబు గారు మాట్లాడుతున్నారని అన్నారు. అలాగే అసలు ముందు ఈ ఐదేళ్లలో మీ నాయకుడు జగన్మోహన్ రెడ్డికి అసెంబ్లీకి వచ్చే దమ్ము ధైర్యం ఉందా అని సవాల్ విసిరారు. ఏటకారపు మాటలు దొర్లుతున్నాయి జాగ్రత్తగా మాట్లాడండి అంబటి అని హెచ్చరించారు. పవన్ కళ్యాణ్ జర్మనీ అని అంటే ఎందుకు వూరికే గింజుకుంటున్నారు అని, పవన్ కళ్యాణ్ అన్న విషయం కాకుండా జర్మనీలో మరేదైనా దాగుందా అని, అలాంటివి ఏమైనా ఉంటే తప్పకుండా బయటికి తీస్తామని అన్నారు. వైసీపీ పార్టీ అసలు రాజకీయ పార్టీ కానే కాదు దొంగల ముఠా పార్టీ అది అని విరుచుకుపడ్డారు. ధైర్యానికి కేరాఫ్ పార్టీ జనసేన... దొంగలకు కేరాఫ్ పార్టీ వైసీపీ పార్టీ అని అన్నారు. అంబటి రాంబాబు పిచ్చి పిచ్చి ప్రేలాపనలు మాట్లాడటం మానుకోక పోతే ఇక చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ప్రజలందరూ కూడా వీరి మాటలు గమనించాలని, వీరు చెప్పే అసత్యాలు నమ్మవద్దని భవిష్యత్తులో జనసేన పార్టీకి అండగా నిలబడాలని అన్నారు. అలాగే జనసేన నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ జర్మనీ గురించి పవన్ కళ్యాణ్ చెప్పిన మాట తీసుకోవాల్సిన పద్ధతిలో వైసిపి నాయకులు తీసుకోవట్లేదని, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు చెప్పినట్టు జర్మనీ అనగానే మరేదో ఉందని, అందుకే వైసిపి వాళ్ళు ఉలిక్కిపడుతున్నారని అన్నారు. రాంబాబులాంటి విద్యావేత్త ఇలాంటి మాటలు మాట్లాడడం సభ్యత కాదని అన్నారు. ఇలా వెటకారంగా మాట్లాడటం వల్లనే గత ఎన్నికల్లో ప్రజలు 11 స్థానాలకు పరిమితం చేశారని, అయినప్పటికీ ఇప్పటికీ తమ పద్ధతి మార్చుకోకుండా అలానే మాట్లాడ్డం వారి అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. వైసీపీకి ఇప్పుడు 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని, కనీసం ఆ 11 సీట్లు కాపాడుకునే ప్రయత్నం అయినా వైసీపీ నాయకులు చేయాలని హితువు పలికారు. నీతికి నిజాయితీకి నిలువుటద్దమైన పవన్ కళ్యాణ్ ముందు అసెంబ్లీలో మాట్లాడే దమ్ము లేకనే జగన్ అసెంబ్లీకి వెళ్లట్లేదని అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి ఉందని, ప్రజలంతా పార్టీకి అండగా నిలబడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లిక, జిల్లా ప్రచార కమిటీ కోఆర్డినేటర్ శిఖా బాలు, సీనియర్ నాయకులు చందు సాంబశివరావు, చట్టాల త్రినాథ్, నక్కల వంశీ కృష్ణ, 47వ డివిజన్ కార్పొరేటర్ యర్రంశెట్టి పద్మావతి తదితరులు పాల్గొన్నారు.




జనసేన పార్టీ


నా సేన కోసం
నా వంతు
WHAT INSPIRED YOU TO DONATE TO JANASENA PARTY
PLEASE SCAN TO
DONATE
మీ విరాళాన్ని ఈ క్రింద ఇచ్చిన QR కోడ్ లేదా
క్రింది లింక్ ద్వారా అందించండి.
https://donations.janasenaparty.org
Beneficiary Name: JanaSena Party
Beneficiary Account No: 99933357111555
IFSC Code : HDFC0002413
HDFC Bank SWIFT Code: HDFCINBB
ప్రపంచ దేశాల NRI కలయిక
JSP GLOBAL TEAM
శతఘ్ని న్యూస్